
Visit us @ http://epaper.suryaa.com




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం, 24 సెప్టెంబర్ 2024
పేజీలు: 04

## నాణ్యత పాటించని స్వీటు దుకాణదారుడు.

బీర్కూర్, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్



బీర్కూరు మండల కేంద్రంలో బూజు పట్టిన స్వీట్లు కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే., బీర్కూరు లో మేకల రాజు అనే కొనుగోలుదారుడు స్వీటుని కొనుగోలు చేశాడు. అందులో వెంట్రుకలతో పాటు బూజు పట్టిన స్వీట్లు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇది గమనించి దుకాణదారుడిని ప్రశ్నించగా వారు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఆరోపించాడు. నాణ్యత పాటించని దుకాణదారుడు పై చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖ అధికారులు ఆహార తనిఖీలు నిర్వహించడం లేదని ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని, ఎప్పటి కప్పుడు తనిఖీలు నిర్వహించాలని కొనుగోలు దారులు తెలిపారు.

## విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు.





నిజాంసాగర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 23 : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొన్ని సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యా సంస్థల సిబ్బంది నిర్లక్ష్యం, జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపంలో భాగంగా ప్రభుత్వం ఉచితంగా అందజేసే ఆహార నాణ్యత లోపంతో తినేందుకు అణువుగా లేదన్న ఆరోపణలు, అధ్యాపకులు సమయపాలన పాటించనటువంటి పనితీరు, దిక్కుతోచని స్థితిలో విద్యార్థినిలు ఇలాంటి ప్రస్తుత సందర్భాలను ఉద్దేశించి (టీయస్పి) తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ నిజాంసాగర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంని సందర్శించి, వంట సామాగ్రి నాణ్యతని పరిశీలించారు. అనంతరం విద్యార్థినిలతో భోజనం చేస్తూ, ఎటువంటి సమస్యలున్నా అన్ని రకాలుగా విద్యార్థి సంఘం నాయకులుగా మేము మీ వెంటే ఉంటామని, అలాగే వచ్చే విద్య సంవత్సరం మంచి ప్రోగ్రెస్ తో పదవ తరగతి విద్యార్థినులు మంచి విజయాన్ని సాధించాలని ఆయన అన్నారు.

## బస్సులు ఆపాలని డీఎంకు వినతి.

రాజంపేట, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్



రాజంపేట మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద కామారెడ్డి నుంచి గుండారం వైపు వెళ్లే బస్సులు ఆపాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. కొంతకాలంగా ఆలయం వద్ద బస్సులు ఆపడం లేదని దీంతో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని, బస్సులు ఆపకపోవడం వల్ల సుమారు 2 కిలోమీటర్ల దూరం కాలనీకి నడవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కాలిని వద్ద బస్సులను ఆపే విధంగా డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు.

## బాధితునికి వడ్డేపల్లి పరామర్శ

సదాశివనగర్, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్



"మండలంలోని ఉత్తునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొప్పాజీవాడి ప్రభాకర్ అనారోగ్యం కారణంతో హైదరాబాద్ లో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని సంబంధిత డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడుగా కంచర్ల బాల కిషన్ గుప్తా ప్రమాణ స్వీకారం.

### ముఖ్య అతిథిగా తెలంగాణ ఆర్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత.




ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి జిల్లా ఆర్య వైశ్య మహా సభ అధ్యక్షుడుగా కంచర్ల బాల కిషన్ గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా కంచర్ల బాలకిషన్ గుప్తాను ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత మాట్లాడుతూ., రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఆర్యవైశ్యులకు శుభసూచకమని రాష్ట్ర చరిత్రలోనే గుర్తింపు రోజుగా అభిమానించారు. ఆర్యవైశ్య నాయకులు ముందు ముందు ఆర్యవైశ్యులకు అండగా ఉ ఒడి ముందుకు నడిపించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. అనంతరం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఎన్నికైన కంచర్ల బాలకిషన్ గుప్తా మాట్లాడుతూ., జిల్లా ఆర్యవైశ్య కుటుంబాలను అండగా ఉంటూ వారిని రాజకీయం గాను వ్యాపార పరంగాను ఒక బలమైన వర్గంగా తయారు చేయడానికి తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే ఆర్యవైశ్య మహిళలు ఆయా విభాగాల్లో అన్ని రంగాల్లో ముందుండి నడవాలని వారికి రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు అండగా ఉంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కంచర్ల లింగం గుప్త, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు మాజీ డిసిసి అధ్యక్షుడు కైలాష్ శ్రీనివాస్ గుప్తా, కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ నార్ల రత్నకుమార్ గుప్త,మాజీ అధ్యక్షుడు దర్శన్ గుప్తా, వంగపల్లి నాగభూషణం గుప్తా, నూతనంగా ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు రాచకొండ సందీప్, ఉప్పల సంతోష్ గుప్తా, రాచకొండ హరిబాబు గుప్త, ఏంసాని సుధాకర్ గుప్తా, మాజీ ఎంపీపీ చేన్న లక్ష్మణ్ గుప్తా,ఎర్ర శ్రీనివాస్ గుప్త, మా శెట్టి వెంకటశం గుప్తా, పిడి హరి నారాయణ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ చేన్న సతీష్ గుప్తా, కాపర్తి శ్రీధర్ గుప్తా, ఓర విట్టల్ గుప్తా తో పాటు ఎల్లారెడ్డి ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినయ్ రెడ్డి జన్మదిన వేడుకలు





ఆర్మూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎంఎల్ఏ, మాజీ మంత్రి ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి లను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ ఆధ్వర్యంలో తేజస్వి తేజో నిలయంలో పిల్లల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన గీతాన్ని ఆలపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పిల్లలందరికీ భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. రాబోయే రోజుల్లో వినయ్ రెడ్డి ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆర్మూర్ నియోజకవర్గానికి అసలైన నాయకులు వినయ్ రెడ్డి అని కొనియాడారు. ఆర్మూర్ మున్సిపల్ కౌన్సిలర్లు ప్రసాద్, లిక్కీ శంకర్, ఆకుల రాము, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, అయ్యప్ప శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వినయ్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

## దివ్యాంగుడి ఇంటి నిర్మాణానికి సహకారం.

భిక్నూర్, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్

రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన పుట్టుకతో మూగ ఆయన మహమ్మద్ మునాఫ్ ఏంటి నిర్మాణం చేపట్టగా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇంటి నిర్మాణం స్లాబు లోనే నిలిచి పోయింది. విషయాన్ని స్థానిక నాయకులు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగుడు కావడంతో వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే ఇంటి నిర్మాణ పూర్తి బాధ్యతను తీసుకొని ఇంటి నిర్మాణానికి కావలసిన ఇటుక, ఇసుక, ఇతర వస్తువులను తన సొంత డబ్బుతో అందించి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హనీఫ్ కుటుంబ సభ్యులు మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కు జీవితాంతం రుణపడి



ఉంటామని చెప్పారు. ఇంటి నిర్మాణ పనులను స్థానిక మాజీ సింగిల్ విండోస్ సొసైటీ చైర్మన్ వంగెటి చిన్న నర్సారెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుడికి ఇల్లు నిర్మించి ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# అనుమతి లేకుండా చర్చి నడుపుతున్న వ్యక్తిపై చర్యలు.





భీమ్‌గల్, సెప్టెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్ : తమ కాలనీకి చెందిన మంచి నీటి బావిని కూల్చి వేయడంతో పాటు, అక్రమంగా ప్రహరీ నిర్మించి అనుమతి లేకుండా జానవాసాల మధ్య చర్చి నడుపుతున్న ఫాస్టర్ పై చర్యలు తీసుకోవాలని మాల సంఘం సభ్యులు కోరారు. సోమవారం మాలసంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిశారు. చర్చి నిర్వాహకుడు తమ కుల సంఘం సభ్యుల మనో భావాలు దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. అనుమతి లేకుండా నడుపుతున్న చర్చి తో పాటు ప్రహరీ నిర్మాణం, బావి కూల్చివేత పై మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. పిర్యాదు స్వీకరించిన మున్సిపల్ అధికారులు ప్రహరిని తొలగించాలని నోటీస్ ఇవ్వడం జరిగిందని, అయినా ఫాస్టర్ పట్టించుకోవడం లేదన్నారు. కుల సంఘం సభ్యులను తీవ్రమైన పదజాలంతో దూషిస్తున్న ఫాస్టర్ పై చర్యలు తీసుకొని, అనుమతి లేకుండా నడుస్తున్న చర్చి ని మూసి వేయడంతో పాటు ప్రహరీ తొలగించి మంచినీటి బావికి వెళ్లే దారి పునరుద్ధరణ చేయాలని కలెక్టర్ కు ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో భీమ్‌గల్ మాలసంఘం, కాలనీ వాసులు ఉన్నారు.

### కామారెడ్డిలో జాబ్ మేళా

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 23

కామారెడ్డి జిల్లాలోని యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగం కల్పించేందుకు ఈనెల 26న ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులు రూమ్ నెంబర్ 121 జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయం నుండి ఉద్యోగ ఇంటర్వ్యూ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి బీపీ మధుసూదన్ రావు ప్రకటనలో తెలిపారు.

# బాధితుడికి చరవాణి అందజేత

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 23 : మండలంలోని తాడిబిలోలి గ్రామానికి చెందిన బాధితుడికి ఫోన్ అందించినట్లు ఏఎస్ఐ బాబురావు తెలిపారు. సోమవారం రెంజల్ పోలీస్ స్టేషన్లో తాడి బిలోలి గ్రామానికి చెందిన బాధితుడు తన ఫోను పోగొట్టుకున్నాడు. బాధితుడు సి ఈ




ఐ ఆర్ యాప్ ద్వారా మీ సేవలో ఆన్లైన్లో నమోదు చేయడంతో, పోలీస్ శాఖ వారి సహకారంతో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని, బాధితుడికి అప్పగించినట్లు తెలిపారు. పోలీసుల సేవలు మరువలేనివని బాధితుడు పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గణేష్, సిబ్బంది ఉన్నారు.

# ఆరు గ్యారంటీలు పక్కా అమలు..

భీమ్‌గల్, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొదిరే స్వామి అన్నారు. సోమవారం భీమ్‌గల్ లోని 5,6 వార్డ్ లలో గ్యాస్ సబ్సిడీ లబ్దిదారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన పత్రాలను అందజేశారు. ఆడబిడ్డ లకు ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి




పథకం ద్వారా రూ 500 లకే సిలిండర్ అందజేస్తున్నామని పేర్కొన్నారు. గ్యాస్ సబ్సిడీ రాని వారు 1967 లేదా 180042500333 నంబర్ల కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య, మల్లెల లక్ష్మణ్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వాక మహేష్, బాల్కొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్ర బాబు, నల్లూరి శ్రీనివాస్, సుంకరి సురేష్, తోట నర్సయ్య, తోట ప్రదీప్, బొదిరే విశాల్, దయ అనిల్, వంశీ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ.

బీర్కూర్, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్

బీర్కూరు మండలంలో సోమవారం బైరాపూర్ మూల మలుపు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాల తనిఖీ సందర్భముగా సిబ్బంది మాట్లాడుతూ., ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్క వాహనానికి నంబర్ ప్లేట్ బిగించాలని లేనిచో వాహనాలను జప్తు చేస్తామని అధిక వేగముతో వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వెళ్లాలని తెలియచేసారు. ఈ తనిఖీలో కానిస్టేబుల్ నంద, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం

కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 23

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 9, 11 వ వార్డ్ లింగాపూర్ కు చెందిన అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఘనంగా పోషణ మాసోత్సవం నిర్వహించి తల్లులు, బాలింతలు, గర్భిణీలకు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని స్థానికంగా లభించే వస్తువులతో పాటు బాలామృతం ఉపయోగించి, ఏఏ వస్తువులను తయారు చేసుకోవచ్చో వివరించి, వాటి వల్ల లభించే ప్రోటీన్లు, విటమిన్లు వివరించి వాటి



ప్రాధాన్యతను వివరించారు. ఆరోగ్యానికి మించిన ఐశ్వర్యం లేదు కనుక కిషోర బాలికలు, బాలింతలు, గర్భిణీలు అంగన్వాడి సేవలను వినియోగించుకొని పోషకారాన్ని ఏ విధంగా తయారు చేసుకోవచ్చు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ లక్ష్మి, టీచర్ పద్మ తో పాటు అంగన్వాడీ టీచర్లు ఉమారాణి వైద్య, టి.పద్మ, జి.లలిత, వి.కల్పన తల్లులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాల సభ్యులు జీవిత భీమా చేసుకోవాలి

రాజంపేట, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్



రాజంపేట మండల సమైక్య కార్యాలయంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డీపీఎం సుధాకర్ హాజరై ప్రతి మహిళా సంఘ సభ్యులు జీవిత భీమా చేసుకోవాలని సూచించారు. అనంతరం పుస్తక నిర్వహణ, జీవిత భీమా గురించి తెలియజేసి చేపల పెంపకం, పాల ఉత్పత్తులు పెంచే విధంగా సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు, మహిళా సంఘ అధ్యక్షులు, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణంలో హాస్యబ్రహ్మ బ్రహ్మానందం సందడి.

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 23



కామారెడ్డి జిల్లా కేంద్రంలో హాస్యనటుడు పద్మశ్రీ డాక్టర్ బ్రహ్మానందం సందడి చేశారు. జిల్లా కేంద్రంలోని నూతనంగా నిర్మించిన బాంబే క్లాత్ షాపింగ్ మాల్ ను ప్రారంభించేదుకు బ్రహ్మానందం ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా బాంబే క్లాత్ షాపింగ్ మాల్ లో బ్రహ్మానందం ప్రత్యేక పూజలు నిర్వహించి షో రూమ్ ను ప్రారంభించారు. అనంతరం బ్రహ్మానందం అభిమానులు భారీగా తరలివచ్చి ఆయనను తిలకించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం అభిమానులతో చేయి ఊపి నమస్కరించారు. అభిమానులు బ్రహ్మానందంతో సెల్ఫీ ఫోటోలు దిగేందుకు ముందుకు వచ్చారు. సుమారు 15 నిమిషాల పాటు బ్రహ్మానందం సందడి చేసి వెళ్లిపోయారు. ప్రారంభోత్సవంలో షోరూం యజమానులు వి టి రాజ్ కుమార్, వి టి లాల్, ఈశ్వర్, ప్రకాష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినయ్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 23



ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు సోమవారం వల్లభపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విండో మాజీ చైర్మెన్ దయాకర్ రావు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్, మాజీ ఉప సర్పంచ్ గంగాధర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భార్యతో చిన్నపాటి గొడవ...

## క్షణికావేశంలో యువకుని ఆత్మహత్య

బిక్కనూర్, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్: భార్యతో చిన్నపాటి గొడవకు క్షణికావేశంలో యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం., మండల కేంద్రానికి చెందిన చిగుళ్ల మధు (25) అనే యువకుడు గొర్రెల కాపరిగా పనిచేస్తూ మండలంలోని పెద్ద మల్లారెడ్డికి చెందిన కృష్ణవేణిని రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో ఆదివారం మధు భార్య కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. విషయం తెలుసుకున్న భర్త మధు ఆస్పత్రికి వెళ్లి తన కొడుకును చూసుకొని మురిసిపోయాడు. ఇంతలో భార్యాభర్తల మధ్య చిన్న గొడవ జరిగింది. మధు కోపంతో ఆస్పత్రి నుండి తన కొడుకును తీసుకెళ్తానని మొండికేయడంతో, కుటుంబ సభ్యులు ఆస్పత్రి సిబ్బంది వారించడంతో అవమానంగా భావించిన మధు ఇంటికి వచ్చి ఇంట్లో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రామచందర్ నాయక్ మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



## తండ్రి, అన్న జ్ఞాపకార్థంగా

## విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందజేత.






ఎల్లారెడ్డి (నాగిరెడ్డిపేట్), సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ : ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా నునుగొండ సత్యనారాయణ మూర్తి పని చేస్తూ, ప్రతి సంవత్సరం తన తండ్రి రాష్ట్రపతి గ్రహీత నునుగొండ అన్నపూర్ణ వెంకటయ్య మరియు తన అన్న రామకృష్ణ ప్రసాద్ జ్ఞాపకార్థంగా విద్యార్థినీ విద్యార్థులకు టై, బెల్టులు, ఎగ్జామ్ ప్యాడ్స్, నోట్ బుక్స్ అలాగే విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందజేస్తామని ఈ సందర్భంగా నునుగొండ సత్యనారాయణ మూర్తి అన్నారు. ఆయన మాట్లాడుతూ., తాను ఉపాధ్యాయుడిగా పని చేసిన ఆయా పాఠశాలల్లో తన తండ్రి ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన నునుగొండ వెంకటయ్య, (రాష్ట్రపతి అవార్డు గ్రహీత), తన అన్న నునుగొండ రామకృష్ణ ప్రసాద్ పేరిట నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పిల్లలకు అవసరమైన స్కూలుకు సంబంధించిన సామాగ్రిని అందిస్తు పేద విద్యార్థులకు తన వంతుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## అఖిలపక్ష సమావేశానికి కుల సంఘ సభ్యులు హాజరు కావాలి

బిక్కనూర్, సెప్టెంబర్ 23, సూర్య మెజర్ న్యూస్



మండల కేంద్రంలోని స్థానిక యూత్ క్లబ్ ఆవరణలో మంగళవారం అఖిలపక్ష సమావేశానికి పట్టణంలోని అన్ని కుల సంఘాల సభ్యులు, పట్టణ మేధావులు, వ్యాపారస్తులు హాజరుకావాలని పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రిలు సూచించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కమిటీ కొనుగోలు చేసిన 10 గుంటల స్థలాన్ని కొందరు నాయకులు కబ్జా చేశారని, ప్రజల సొమ్ముతో రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం కోసం కొనుగోలు చేసిన స్థలాన్ని కబ్జా చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, 10 గుంటల స్థలం విషయంలో పట్టణంలోని అన్ని కుల సంఘాల సభ్యులు హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాలని, అఖిలపక్ష నాయకులు, అన్ని కుల సంఘాల సభ్యులు కలిసి కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ అందె మహేందర్ రెడ్డి, నాయకులు సుబ్బారావు, సరస్వతి ప్రభాకర్, ఉప్పరి సాయిలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలి





సదాశివనగర్

సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి జిల్లా గాంధారి మండలం పోతంగల్ కలాన్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మాజీ న్యాయమూర్తి ఎం.ఎ సలీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., నేటి రోజుల్లో విద్యార్థి విద్యార్థులకు చదువుతో పాటు వివిధ చట్టాలపైన అవగాహన ఎంతో అవసరమని అన్నారు. మరియు సమాచార హక్కు చట్టం 2005 మరియు విద్యా హక్కు చట్టం 2009 గురించి, బాల కార్మిక హక్కుచట్టం, బాల్య వివాహాల నివారణ చట్టం వివిధ చట్టాల గురించి వివరించారు. అలాగే ప్రజలు వారికి కావలసిన సమాచారాన్ని దరఖాస్తు చేసుకొని 30 రోజులలో తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్త న్యాయవాది ఈక శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గౌస్, కార్యదర్శి ఆయుబ్, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ లో ఆదివాసి కాంగ్రెస్ సమావేశం.



రాజంపేట, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ : ఆదివాసి చైర్మన్ బెల్లయ్య నాయక్ సమావేశం ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బంజారా లు కష్ట పడి కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి తోడ్పాటు చేశారని అన్నారు. రాబోయే ఎన్నికలలో జనరల్ స్థానాల్లో కూడా బంజారాలకు స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు బంజారా లు అధికారికంగా ఆర్థికంగా ముందుండాలని చెప్పారు. ఈ సమావేశానికి 33 జిల్లాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ., బంజారాలకు ఏ విధంగా అయినా రాజకీయంగా ముందుకు తీసుకెళ్లి ప్రయత్నం చేస్తామని అదేవిధంగా బంజారా ఆర్థిక స్థితిగతులకు తోడ్పాటు ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాణా ప్రతాప్. ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు మదన్ లాల్, రాజంపేట మండల బంజారా నాయకులు పాల్గొనడం జరిగింది.

## భారతీయ కిసాన్ సంఘ్ మండల కమిటీ ఏర్పాటు




గాంధారి, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్. భారతీయ కిసాన్ సంఘ్ గాంధారి మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారతీయ కిసాన్ సంఘ్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు రాము, జిల్లా సభ్యులు వెంకట్ రెడ్డి, అంజన్న ఆనంద్ రావు విఠల్ రెడ్డి, నగేష్ లు పాల్గొని మండల కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షునిగా అర్ల మాధవరావు, ఉపాధ్యక్షులుగా విఠల్ రెడ్డి కార్యదర్శిగా చాకలి లక్ష్మణ్, సోషల్మీడియా కన్వీనర్గా ఆర్ల రాజు రెవిన్యూ సమస్యల ప్రతినిధిగా వెంకట్ రెడ్డి, రాజేందర్ రావు, విద్యుత్ సమస్యల ప్రతినిధిగా సూర్ల కిషన్ రావు, సలహాదారుగా ఆర్ల శంకర్ రావులను మండల బాధ్యులుగా ఎన్నుకున్నారు. భారతీయ కిసాన్ సంఘ్ రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు.

### కామారెడ్డి లో అక్టోబర్ 5 న రాష్ట్ర మహాసభలు

భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర మహాసభలు కామారెడ్డి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 5 వ తేదిన నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు. ప్రతి పంటకు గిట్టుబాటు ధర, రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడం, ప్రతి రైతుకు బేషరతుగా 2 లక్షల రుణమాఫీ, ప్రతి ఎకరానికి రైతు భరోసాగా 15 వేల రూపాయల అమలు, ప్రతి పంటకు 500 రూపాయలు బోనస్, పంట బీమా అమలు వంటి రైతు సమస్యల సాధనకు రైతులందరు సంగటితంగా పోరాటం చేయడానికి రాష్ట్ర సభలు వేదిక అవుతుందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హారాలే రావుసాహెబ్ రావు, ఆర్ల భాస్కర్ రావు, అనిల్, భూపతి, గగ్గ నాయక్, బల్వంత్ రావు రైతులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తుగా చెరువులో పడి టైపిస్టు మృతి.

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 23 : కామారెడ్డి పట్టణానికి చెందిన కల్కి నగర్ నాయకోటి శ్రీనివాస్ సన్ ఆఫ్ కిష్టయ్య స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో టైపిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాస్ ప్రమాదవశాత్తుగా



కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు ప్రాంతంలో చెరువులో పడి సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మృతుడి భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు భిక్కనూరు ఎమ్మార్వో కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న కల్కి నగర్ నివాసి సోమవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఇంట్లో నుండి బయలుదేరి స్నానం కొరకు అని వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన మృతుడు నాయకోటి శ్రీనివాస్ ఎంతకీ ఇంటికి రాకపోవడంతో భార్య చంద్రకళకు అనుమానం వచ్చి సుమారు 11 గంటల ప్రాంతంలో భర్త ఆచూకీ కొరకు భార్య చంద్రకళ పట్టణంలోని ప్రాంతాలలో చెరువు వద్దకు వెళ్లి చూసేసరికి చెరువు పక్కన మోటార్ సైకిల్ చెప్పులు, బట్టలు ఉండడంతో వెంటనే అనుమానం వచ్చి భార్య చంద్రకళ, కూతురు సౌమ్యతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వెతకగా మృతుడు శ్రీనివాస్ మృతదేహం లభించింది. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి మృత దేహాన్ని తరలించినట్లు దేవునిపల్లి ఎస్ఐ రాజు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు.

### మోడల్ స్కూల్లో పార్ట్ టైం టీచర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ : ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూల్ లో పార్ట్ టైం టీచర్ల నియామకం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్లో పిజిటి మ్యాథ్స్, పిజిటి కెమిస్ట్రీ, పిజిటి బాటని, పిజిటి కామర్స్, టిజిటి ఇంగ్లీష్, టిజిటి సైన్స్, టిజిటి సోషల్ సబ్జెక్టులకు సంబంధించి ఖాళీలు ఉన్నాయని ప్రిన్సిపల్ తెలిపారు. పిజిటిలో సంబంధిత సబ్జెక్టుతో పాటు బిఈడి, టిజిటికి డిగ్రీ తో పాటు బీఈడీ ఉన్నవారు అర్హులని అన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల లోపు పాఠశాలలో దరఖాస్తులు అందజేయాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు డెమో క్లాసుల నిర్వహణ తర్వాత నియామకం జరుగుతుందని అన్నారు.

## వీధి లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ : ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో గల ఐదవ వార్డు గండిమాసానిపేట్, కొత్తపల్లిలో వీధి లైట్లు సరిగ్గా రావడంలేదని, నూతన లైట్లు ఏర్పాటు చేయాలని కొత్తపల్లి గేటు వద్ద ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయాలని గండిమాసానిపేట్ గేట్ వద్ద ఉన్న ఐమాక్స్ లైట్లు రావడం లేదని వాటిని కూడా రిపేరు చేసి లైట్లు వచ్చే విధంగా చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు ఐదవ వార్డు యువకులు వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే వీధిలైట్ల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులి రమేష్ ,కుసులకంటి శంకర్, పులిబాలు, పులి భరత్, వృత్తం తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు వరి మద్దతు ధర క్వింటాల్కు 3500 కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలి.

ఎడపల్లి సెప్టెంబర్ 23,సూర్య మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కు రైతులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో పాటు వరి ధాన్యం క్వింటాల్కు 3500 కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలంటూ డిప్యూటీ తహసీల్దార్ అనూష కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., రైతులు పంటలు కోత దశకు రావడంతో వరి కోతలు షోరూం చేశారని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో దళారులు చేతిలో రైతులు మోసపోతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శ్రీపతి మల్లేష్,సుదర్శన్, హనుమాన్లు, కాశ రవి, వైద్యనాథ్,తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్య రహిత తెలంగాణ కోసం అందరు కృషి చేయాలి.

రాజంపేట, సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్ : మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సెల్ఫోన్ వినియోగంపై విద్యార్థులు నియంత్రణ సాధించాలని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ సర్టిఫైడ్ ట్రైనర్ %ం% స్పీకర్ రమేష్ రమేష్ చైతన్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం నషాముక్త భారత్ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్య రహిత తెలంగాణ కార్యక్రమంలో ద్రవ్యరహిత భాగంగా ప్రభుత్వ గిరిజన డిగ్రీ కళాశాల వసతి గృహంలో కామారెడ్డిలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల వచ్చే అనర్థాలు, మితి మీరిన సోషల్ మీడియా వాడకం వల్ల వచ్చే అవర్థనాలు అనే అంశాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలు ముందు సరదా కోసం ప్రారంభించి ఆ తర్వాత విద్యార్థులు ఆ ఊబిలో నుండి బయటకి రాలేక అటు మానసికంగా, సామాజికంగా సమస్యలను ఎదుర్కుంటున్నారు. ఒక్కో సారి ఇవి ఆత్మహత్యలకు, మానభంగాలకు, రోడ్డు ప్రమాణాలు ఎక్కువ కావడానికి మాదక ద్రవ్యాలు కారణమౌతున్నాయని అన్నారు. ఎవరైనా డ్రగ్స్ అలవాటు పడితే వారు నేతలు గాని సంబంధిత పోలీస్ స్టేషన్ కి గాని, అధికారులకు గాని తెలియజేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి భదితుడికి ధ్యేయం తగిన కౌన్సిలింగ్, చికిత్స అందిస్తారని అన్నారు. సోషల్ మీడియా గూర్చి మాట్లాడుతూ మితిమీరిన మొబైల్ ఫోన్ వాడకం వలన విలువైన సమయం వృధా అవ్వడమే గాకుండా మానసిక శారీరక సమస్యల ఉత్పన్నమవుతున్నాయని సోషల్ మీడియాలో విచ్చల విడి అశ్లీలత వలన యువకులు పక్కదారి పట్టకుండా జాగ్రత్తగా లక్ష్యం పైన దృష్టి సారించాలని అన్నారు. సమయాన్ని పెట్టుబడిగా వినియోగించు భవిష్యత్తులో విద్యార్థులు నవ సమాజ నిర్మాణంలో భాగం కావాలని అన్నారు. ఈ కార్యక్రమలో ప్రిన్సిపల్ అన్నపూర్ణ అధ్యాపక బృందం ఇతరులు పాల్గొన్నారు.



### గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు ప్రారంభం

భిక్కనూర్: సెప్టెంబర్ 23, సూర్య మేజర్ న్యూస్: మండలంలోని జంగంపల్లి రైతు వేదికలో మండలంలోని అన్ని గ్రామాల మంచినీటి సరఫరా సహాయకులకు శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని అన్ని గ్రామాల నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేసి వారికి మిషన్ భగీరథ తాగునీరు సరఫరా, లోపాల నివారణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ తరగతులు నేటి నుండి నాలుగు రోజులపాటు కొనసాగుతాయని వివరించారు.